# గృహాన్వేషణ

"నేనిప్పుడు ఉంటూఉన్న ఇల్లుమార్చదలుచుకున్నాను. ఇంకో ఇంటికోసం వెతకాలి. నువ్వు కూడా రావాలి" అన్నాడు సూర్యం.

"ఏం; ఇప్పుడున్న ఇంటికేం? అది బాగానే ఉందిగా" అన్నాడు రామం.

"ఆయింటికివచ్చిన ప్రమాదమేమీ లేదు" అన్నాడు సూర్యం.

"మరి?" అన్నాడు రామం.

ఆయిల్లుమార్చడం ఏమాత్రమూ సబబుగా తోచలేదు రామానికి. ఆయింటికోసం సూర్యంతోపాటు తానూ ఎంతో శ్రమపడి తిరిగాడు. మళ్ళీ ఇప్పుడు ఇల్లు వెదకాలంటే అషామాషీ వ్యాపారమా? అసలాయింటిని గురించి రామందృష్టే వేరు.

ఆయింటికేం; అది తాటాకుఇల్లూ కాదు; పెంకుటిల్లూ కాదు; డాబా. చుట్టూ-అంత దక్కుబడి కాకపోయినా ప్రహరీగోడ ఉంది. ఉత్తరపువైపున ఒక గజం మేర కాస్త పడిపోయింది. ఆద్వారాన వరాహ సంతానాలు వచ్చి పోతూఉంటాయి దొడ్లో మినుములూ పెసలూ వంటి వాటిని ఎండబోసిన ఆడవాళ్లు అశ్రద్ధగా ఇంట్లో కూచొని కునుపాట్లు పడుతున్నారో ఏమో అని కాస్తపర్యవేక్షించి, ఎడనెడా హెచ్చరించి పోయే ఆమూగజీవాలమీద కోపపడటం ఏమంత సంస్కారం ఉన్నట్టు?

దొడ్లో మంచినీటి కుళాయి లేదన్నమాటేగాని చక్కగా - చుట్టూ గచ్చు చేయించిన నుయ్యి ఉంది. బారెడంటే బారెడే తాడు చాలు అందులో నీరు కాస్త ఎక్కువ ఉప్పగానే ఉండవచ్చుగాక, అంతపైకి ఉండటంవల్ల తోడుకోవటానికి ఎంత సుఖం! ఆనీళ్లు చెంబులూ తప్పాలాలూ తోలుచుకోవటానికీ, ఇంగతా వాడకానికీ పనికివస్తాయి.

అవి చెంబులు తోలటానికి పనికిరావనీ, వాటితో చెంబులుతోలిస్తే ఆ చెంబులు వంటపెంకులులా తయారవుతాయనీ, ఆనీళ్లని కాచినటైతే తెట్టె గడుతుందనీ, ఆనీటితో మొహం కడుక్కుందామంటే ఎంత రుద్దినా సబ్బు అరుగుతుందే కాని నురగరాదనీ సూర్యంభార్య అంటుంది కాని, అవి నమ్మదగిన మాటలు కావు.

ఆ నీళ్ళతో పప్పుకూడా ఉడుకుతుందంటారు కొందరు.

'ఉడక కేం జేస్తుంది? పొయ్యిమీద పడేసి మంట పెట్టటం ప్రారంభిస్తే సరి, ఇవ్వాళటికి కాకపోతే రేపటికయినా ఉడుకుతుంది!" అని సూర్యంభార్య అంటుంది కాని ఆవిడ మోస్తరే అంత.

ఇంటి ముందరే కుళాయి ఉంది. జనం రద్దీ కాస్త ఎక్కువయినప్పుడు - బాహాబాహీ, శిఖాశిఖి, బిందెబిందె యుద్ధాలు జరుగుతుంటాయి అనే మాట యథార్థమే అయినా గుమ్మంముందు కుళాయి గనుక అది లెక్కలోకి తీసుకోవలసింది కాదు. అదీకాక, కళాత్మక దృష్టితో చూచినప్పుడు లోటాకుల సమరం జరగని కుళాయి శోభాహీనమే అయి ఊరుకుంటుంది కూడా

ఇరుగుపొరుగులవిషయం వేరే చెప్పక్కఱలేదు. అటువంటి పొంతన మరెక్కడా ఉండదు.

ఇంటికి దక్షిణంవైపున పోలీసు ఇన్‌స్పెక్టరుగారి ఇల్లు ఇంట్లో దొంగలు పడతారనే భయంలేదు. వాళ్ళ యింట్లోనే దొంగలు పడ్డారంటే అది వేరే విషయం.

ఇంటి కెదురుగా ప్లీడరు గారి యిల్లు. ఎప్పుడయినా సలహా అవసరమైతే ఇట్టే తీసుకోవచ్చు. ఇంటి కెదురుగా ఉన్నందువల్ల ఒరిగేదేమిటి? ఆయనమాత్రం డబ్బు పుచ్చుకోకుండా సలహా ఇస్తారా? 'డబ్బిస్తే డెబ్బైమంది ప్లీడర్లు' అని ఎవరైనా అంటే అది వివేచనతో కూడుకొన్న మాట కాదు. ఎలా అయినా ఎదురింటివాడు అనే మొహమాటం ఏమైపోతుంది?

ఇంటికి ఉత్తరపుదిక్కున ఒక సుప్రసిద్ధ నటుని కాపురం. ఎంచక్కా దాంపత్యం అంటే వాళ్ళదే. దంపతులిద్దరూ ఎప్పుడూ యుగళగానలోలురై ఉంటారు ఇంట్లో రేడియోలేని బాధలేదు "విసిగిచస్తున్నాం" అనే ఆక్షేపణ పడలేనిది మాటవరసకి — ఇంట్లో ఎవరైనా కాలంచేస్తారు — అస్తమానమూ అందరూ పరామర్శించటానికి వస్తూ ఉంటారు వచ్చినప్పుడల్లా ఇంట్లో వాళ్లూ ఆ వచ్చినవాళ్లూ కలిసి బృందశోకమే ఆలాపిస్తారు అప్పుడు భరిస్తారా లేదా? దానిమీద ఈ యుగళగానం ఎంత మెఱుగని!

ఇక పక్కవాటావాళ్ళతో పడటం లేదంటాడు. వీళ్లను ఎన్నోసార్లు సూర్యమే అన్నాడు. ఆ పక్కవాటాలోని 'అతనూ' తనూ కలసి మెలిసి ఉంటామనీ, అతను ఎంతో మంచివాడనీ, గంగిగోవులాటివాడనీను. మొగవాళ్ళ మనసులు కలిసినా ఆడవాళ్ళ స్వభావాలు అతికలేదనటానికి ఆధారం లేదు. 'అతని' పత్నీ ఇతని అర్ధాంగీ కూడా చాలా స్నేహంగా ఉంటారని సూర్యమే చెప్పాడు.


'అనంతం'


ప్రస్ఫుటమైన శబ్దగ్రహణమునకు

## ఝంకార్ రేడియో

(విల్లావారి యాజమాన్యమున తయారైనవి)

కోరండి



POPULAR

సరసమైనధరలో ప్రఖ్యాతిగాంచిన రేడియో

అన్నిస్టేషనులనుండి వినవచ్చును

6 వాల్వులు, 3 బ్యాండులు అందమైన

వాల్ నట్ కాబినెట్టు.

A C., A C./D.C, డ్రైబ్యాటరీలలో

దొరుకును. ధర రు 180/-

ఆంధ్రకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు,

టెరిటోరియల్ ఏజెన్సీస్,

పి. బి. నెం. 373, విజయవాడ - 2

ప్రాతినిధ్యము లేనిచోట్ల ప్రతినిధులు కావలెను

ఇక ఇల్లుగలవాళ్లతోటే సూర్యానికి పని ఉంటేదు.

అసలు ఆ ఇల్లుగలవాళ్లంటూ ఎందరో లేరు. ఒక్కతే ఆ యింటికి యజమానురాలు. ధర్మశాస్త్రదృష్ట్యా ఆయింటికీ ఆవిడకూ యజమాని ఇంకొకఆయన ఉన్నాడు. కాని వాస్తవికజగత్తులో ఆవిడే ఆయనకూ యజమానురాలు కావటాన ఇలా అనవలసి వచ్చింది; 'ఒక్కతే' అని.

ఆవిడ ప్రక్కవాటాలోనే ఉంటూ వీళ్ల మీద ఏమన్నా అజమాయిషీ చేస్తూ లేని పోని పెత్తనదారైందా అంటే అందు కవకాశమే లేదు. ప్రక్కవీథిలో వేరేయింట్లో ఉంటూఉండావిడ.

ఏమైనా, ఆవిడవిషయంలో సూర్యం అదోలా ఉంటూ వచ్చాడనే చెప్పాలి.

అస లాయింట్లోకి సూర్యం ప్రవేశించని ముందు సంగతి...

ఇంటికోసం తిరిగి తిరిగి ఆ డాబా 'అద్దెకివ్వబడును' అని తెలిసికొని సూర్యం-రామం కలిసి వెళ్లి ఆవిడతో అన్ని విషయాలూ మాటాడుకొన్నారు. 'ఇంక ఎల్లుండి వచ్చి ప్రవేశించాలి' అని కూడా నిర్ణయించుకొన్నారు.

'మామ్మగారూ! మేము ఎల్లుండి వచ్చి ప్రవేశిస్తాం. మీరు మీ పనిమనిషిచేత రేపు కాస్త ఈ యిల్లు కడిగించి దులిపించండి' అన్నాడు సూర్యం.

'అలాగే నాయనా! అదెంతపని. కాని, ఒక్కమాట చెప్పుతున్నారా బాబూ, మా దాసీది ఉంది చూశారూ, వట్టి బద్ధకపు మొద్దు. దున్నబోతే దూడల్లోకి, మెయ్యబోతే ఎడ్లలోకి పోయే రకం. 'ఆ ఇల్లు బాగు చెయ్యవే' అని నేనంటాననుకోండి. నేనన్నాను గనక మొక్కుబడి చెల్లించినట్టు ఓ చీపురలా వేసి, ఓ చెంబెడునీళ్ళలా పోసి అయిందనిపిస్తుంది. ఏం సార్థకం? నేను పనిచేయించానని మీ రనుకొంటారు. చెయ్యమన్నానుకదా అని నేననుకొంటాను. ఎల్లుండి పొద్దున్నే మీరు వచ్చి ప్రవేశిస్తారు. కాని, మళ్ళీ అంతపనీ పాపం ఆ ఆడకూతురు ఒక్కత్తే-మీ ఆవిడ-అప్పటి కప్పుడు చేసుకొంటే నేకాని సామాను సర్దుకోవటానికి వీలుండదుగద! కనకా, రేపు మీ దాసీదాన్ని రమ్మని మీరు దగ్గరుండి బాగు చేయించుకొంటే ఎంచక్కా ఎల్లుండి రాజాలా అద్దంలాఉన్న ఇంట్లో ప్రవేశించవచ్చు. ఏమయినా పనిమనిషి చేసేపని ఏం శుభ్రంగా ఉంటుంది?" అంది ఆవిడ.

మాటు మాటాడక, ఇవతలికి వచ్చినాక 'ఈవిడ పెడసరపుకబుర్లాగుంటేనే; పైగా చాణక్యుడి ప్రియశిష్యురా లనుకొంటాను కూడాను' అన్నాడు సూర్యం.

'వ్యవహారం దగ్గిర నిక్కచ్చిగా ఉండటం పెడసరితనమా? అంత్యనిష్ఠూరం కంటె ఆదినిష్ఠూరమే మంచిది. ఆవిడ ఎంత మంచిది కాకపోతే మీ సుఖం కోరి, తన దాసీదాని అసమర్థతనుకూడా ఒప్పుకొని, ఇల్లు బాగుచేయించుకోమని చెపుతుంది?' అన్నాడు రామం.

"మంచితనమూ లేదు మంటిగడ్డా లేదు.



# ★ గృహాన్వేషణ ★

అది అంతా పనిచేయించటం తప్పించుకోవటానికి వేసిన ఎత్తు. ముందీవిడతో వేగగలమూ అని " అన్నాడు సూర్యం.

'సరే ఏమయినా తప్పదుగదా, ప్రస్తుతం ప్రవేశించు; తరవాత చూద్దాం. ముందే ఊహాగానం దేనికి?' అన్నాడు రామం.

ప్రవేశించాక కొన్నాళ్లు గడిచాయి.

'మటి సున్నం వేయించటంమూ ఏమి చేశారు మామ్మగారు' అన్నాడోసారు సూర్యం.

'అయ్యో నాయనా, నాతో మీరు చెప్పాలా? నా యింటి అందం చందం నే నెఱగనూ? మీరంటే ఈ ఇంటికి క్రొత్త వారు కానీ, నేను మీవంటివారి కెందఱ కద్దెకిచ్చానో! వాళ్ల కందఱకూ తెలుసు; నేను ఇంటి శుభ్రతనుగుఱించీ, అందచందాలగుఱించీ, అద్దెకుండేవాళ్ల సౌకర్యాలగుఱించీ ఎంత శ్రద్ధ తీసికుంటానో. ఇక

రెండునెలల్లో సంక్రాంతి పండగ వస్తోందా, ఇప్పుడే గోడలకి వెల్లవేయిస్తే అప్పటికి గోడలు మాసిపోవూ? నాయనా! ఏది ఎప్పుడు మనకు అవసరమో మనమే తెలుసుకోకపోతే ఎలా?' అంది ఇంటావిడ.

పండగ వెళ్ళింది...

"పండగకి వెల్లవేయిస్తామన్నారు; పండగ వెళ్లిపోయిందిగాని మన గోడలు మామూలుగానే ఉన్నాయి." అన్న సూర్యం తన యీ క్రింది వాక్యాలతోటి సమాధానపడి, సంతృప్తి చెంది, సానుభూతి చూపాలని ఆశించిందావిడ.

'మా అమ్మాయీ, అల్లుడూ, పిల్లలూ వస్తామన్నారు; వచ్చారు. వాళ్లు వస్తారనీ వచ్చినా ఇంతలేసి ఖర్చులు అవుతాయనీ నేను అనుకోలేదు. ఇంకా ఏమిపెట్టి నేను వెల్లవేయించేది? బాబూ! ఇబ్బందు లందఱికీ వస్తూఉంటాయి. అందరి సుఖాలూ ఒకలాటివి కావు. కాని, కష్టాలందఱికూ సమానమే బాబూ! మీకే ఇలాటి అదనపుఖర్చులు తగిలితే ఏంచేస్తారు? పండుగకి వచ్చిన ఆడపడుచును ఆదరిస్తారా, ఇంటికి వెల్లవేయిస్తారా?"

ఇవన్నీ చెప్పి 'ఆవిడతో మాటాడటమంటేనే భయమౌతుంది; పలకరిస్తే చాలు; పెద్ద ఉపన్యాసమిస్తుం దావిడ.' అనేవాడు రామంతో సూర్యం.

ఆవిడగుఱించి ఒకప్పుడు రామంతో ఇలా గన్నాడు సూర్యం.

"ఫస్టుతారీఖు రావటం భయం; ఇంటి మీదకు వచ్చిపడుతుంది. మార్వాడీలాగ ఇచ్చేదాకా కదలదు, వదలదు. పైగా వచ్చి కెలకోకరకంగా కూస్తుంది. ఒక్కరోజు ఆలస్యమయితే అద్దె ఇవ్వటానికి; వెయ్యిమంది తాటకలూ, పదివేలమంది శూర్పణఖలూ, లక్షమంది లంఖిణులూ ఈ విడ ఒక్కత్తె రూపం ధరించి వచ్చారనిపిస్తుంది."

సూర్యం మాటలలో ఇంత నిజం ఉంది - ఇంత అతిశయోక్తి ఉంది అని చెప్పేదానికంటే ఆ సంఘటనలనే టూకీగా మనవి చేయటం మంచిపద్ధతి అనుకొంటాను.

'చూడు అమ్మాయీ, నెలా పూర్తి అయ్యేటప్పటికి నా అద్దె నా మొహాన పారెయ్యాలి; ఇక ఇలా ఆలస్యం చెయ్యకన్డు, అని చెప్పు మీ ఆయనతో.'

మొట్టమొదటిసారి రెండురోజులు ఆలస్యంగా అద్దె యిచ్చినపుడు ఆ విధంగా అంది ఇంటావిడ నాభార్య నని సూర్యం మిత్రుడితో చెప్పాడు.

ఇంకోసారి...

'నాడు ఊరికి వెళ్లారు; రాకుంటేనే ఇస్తాము' అంది సూర్యంభార్య ఇంటావిడతో.

'వెఱిదానా! అతను ఊరు వెళ్లాడే అనుకో! డబ్బంతా కూడా తీసుకువెళ్లాడంటావా? నీ చేతి కేమీ ఇవ్వలేదు? ఇచ్చి ఉండకపోవచ్చును. అమ్మాయీ! సంపాదించటం మగవాడివంతు; జాగ్రత్తచేయటం ఆడదానివంతు; ఇదీ తెలుసుకోకపోతే ఎలా? ఐనా నా కెందుకు. నా అద్దె కిలా ఆలస్యం చేయటం బాగోదమ్మాయీ, మళ్లీ ఓ సారి చెపుతున్నాను' అంది ఇంటావిడ.

ఈ విషయం చెప్పి 'ఇలాంటి ఉపదేశాలు చేయవలసినదేనా?' అనడిగాడు సూర్యం రామున్ని.

ఇటీవలే సూర్యం ఊరుకు వెళ్లి ఐదో తారీఖుదాకా రాలేదు. అప్పుడు జరిగిన 'రభస'గుఱించి ఇలా అన్నాడు సూర్యం.

"ఇప్పుడే ఆవిడ విశ్వరూపప్రదర్శనం చేసింది. 'నేను మీ నౌకరునటమ్మా, మీ యింటిచుట్టూ తిరగటానికి? ఫస్టుతారీఖు సాయంత్రానికల్లా మా యింటికి తీసుకువచ్చి ఇవ్వమను మీ ఆయన్ని. ఏం పెద్దమనిషమ్మా! అద్దె ఇవ్వబడుతుందని ఊరుకు వెడుతూ ఉంటాడే,' అని నడివీథిలో నిలబడి నానా మాటలూ అనిపోయిందట.

"ఇదివఱకున్న అయ్యరు మా కెన్నో అద్దెకూ మొండిచెయ్యి చూపించి అర్ధరాత్రివేళ లేచిపోతే ఏం చేసింది? నేను న్యాయంగా కనుపిస్తున్నాననా ఇలా అల్లరిపెట్టడం?

"ఒక రోజు ముందవుతుంది వెనకవుతుంది ఇవ్వటం. మంచీ చెడ్డా తెలుసుకోవద్దూ?" అని ఉద్రిక్తుడై ముగించాడు సూర్యం.

"అవునయ్యా, ఆవిడ అలా మోసపోయింది కనకనే ఇప్పుడు జాగ్రత్తపడుతోంది. మోసంచేసేదాకా ఎవళ్లు మంచివాళ్లో ఎవళ్లు చెడ్డవాళ్లో ఏం తెలుస్తుంది? సమయానికి అద్దె ఇవ్వలేక, 'అంది' అని అభిమానపడితే అర్థంలేదు" అన్నాడు రామం.

"నువ్వేనా మాటాడేదీ? నువ్వద్దెకుంటే ఇంటి యజమాని నీతో ఇలాగే మసులుతున్నాడా? నువ్వు సరీగ్గా ఫస్టుతారీఖు సాయంత్రానికే ఇస్తున్నావా ప్రతి నెలా? ఏమయినా ఇంక నేనా కొంపలో ఉండలేను. ఇంకో కొంప వెతకటానికి వస్తావా, రావా? నీ నానుడు వేరం వదిలి చెప్పు" అన్నాడు సూర్యం.

"సరేనడు; నీ యిష్టం. ఎక్కడికి వెళ్ళినా ఏదో ఒక గొడవ ఉంటూనే ఉంటుంది; చిన్నదో, పెద్దదో; వదు. నీ మనసూ తీరుతుంది. మళ్లీ ఓ పట్టాన కొంప కుదిరి తగులడుతుందా?" అని లేచాడు రామం. ★





నారసింహా లేహ్యాము

బంగారుతో చేరినది. మేహము విశ్లాక, దిస్సత్తువ మొదలగువాటిని హరించి బలమునురక్తవృద్ధినికలిగించును. 20తు. డబ్బీ రు3-4. పోస్టేజి 0-15. పి.సి.వి. అండ్ కో, "ఆయుర్వేదసమాజం" పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ప్రసిద్ధమైన నంజనగూడు పండ్లపొడి తో

అగత్యమైన కుటుంబ ఔషధములు

కాస్మస్ కస్తూరి మాత్రలు...0-8-0

కర్జక్ గోరోజన మాత్రలు... 0-8-0

బాలక్స్ విరేచనముకుటకు మాత్రలు... 0-6-0

మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు

యునైటెడ్ కన్‌సర్న్, బందరు వద్ద, మద్రాసు-1. విజయవాడ.



కాశ్మీరు శాలువ

రు. 2-8-0 మాత్రమే

96" × 54",

కొలతగలకాశ్మీరు శాలువ రు 2-8-0

లకు వస్తోంది. పోస్టేజి అదనం. స్టాకు పరిమితంగా ఉంది. వివరం ఇంగ్లీషులో వ్రాయండి:

KASHMIRI SHAWL HOUSE,
Durgiana (A. P. W.) Amritsar